పెద్దకథ :

# అంతిమ విజయం

—కురుమద్దాలి విజయలక్ష్మి

(గత సంచిక తరువాయి)

హైదరాబాద్ పోయే బస్సు బయలు దేరింది

నాకు కొద్ది దూరంలో మరో సీటు మీద కూర్చున్న వృద్ధ జంబూకం ఆకలి గొన్న సింహంలా రెప్పలన్నా ఆర్పకుండా నన్నే చూస్తున్నాడు.

అందమైన కాలేజి గరల్‌లా వున్న నా రూపం మత్తు గొలుపుతున్నదేమో ? గంగూరాం ముఠాలో మరో అనుచరుడు నన్ను వెంబడిస్తున్నాడేమో ? అస్తి పంజరం కార్డ్ నా చేతికి అందినవాడె అనుమాన భూతం అనుక్షణం వెంటాడు తున్నది.

వృద్ధ జంబూకం మీద చిరునవ్వు బాణం విసిరాను

వెంటనే జంబూకంగారి చెయ్యి మూతి మీదకు పోయింది - మీసాలు సవరించు కోటానికి.

లోలోపల నవ్వుకున్నాను. మొగవాడు అన్నింటిలో బలవంతుడే ,తెలివి కలవాడే, ఒక్క ఆడదాన్ని చూచినప్పుడు తప్ప.

ఎదుటి సీటులో వున్న ఆమె పేపరు తిరగవేస్తూ, భర్తకాబోలు అతనితో అంటు న్నది.

"యిది చదివారా ? హోటల్లో యువతి ఆత్మహత్యట !"

"ఎవడో లేవతీసుకు వచ్చి మోసం చేసి వుంటాడు. ఆత్మహత్య చేసుకో కేం చేస్తుంది ?" నాలుక చప్పరిస్తూ తేలికగా అన్నాడు ఆమె భర్త.

"సినిమాలండీ ! దిక్కుమాలిన సినిమాల పిచ్చివల్ల సినిమాస్టారునవుదామని ఇంట్లోంచి పారిపోయి వచ్చి వుంటుంది. లాభంలేక ఆత్మహత్య చేసుకొని వుంటుంది."

"కావచ్చు !" నీరసంగా అన్నాడు ఆమె భర్త.

వాళ్ళ సంభాషణ వినగానే సుశీల హత్య గురించి కాదుకదా అనిపించింది.

ఓసారి పేపరు యిస్తారా ?" ఆమెను అడిగాను.

"దిక్కుమాలిన సంగతులు తప్ప ఏముంటాయమ్మా ? హత్యలు - వాడు కారు కింద పడిచచ్చాడు. వీడు రైలులో ప్రయాణం చేస్తూ హార్ట్ ఎటాక్‌తో పోయాడు. ఫలానావాడు ఫలానా వాడిని ఫలానా కారణంతో పొడిచి చంపాడు. ఇలాటివి తప్ప

మరో కొత్త సంగతులు వుండవు కదా ప్రతి రోజూ పేపరులో," అంటూ పేపరు యిచ్చింది.

ఏదో అనాలికాబట్టి.... "నిజం చెప్పారు." అన్నాను మెచ్చుకోలుగా పేపరు అందు కుంటూ.

ఆత్మహత్య చేసుకున్న యువతి గురించి చదివి హాయిగా వూపిరి పీల్చుకున్నాను.

బొంబాయి హోటల్లో జరిగిన యువతి ఆత్మహత్య అది.

పేపరు చదివే అలవాటు లేకపోయినా పేపరు చదివేదానిలా తీసుకున్నాను కాబట్టి తిరగేస్తున్నాను. హెడ్డింగులు చదువుతూ.

ఓచోట నా చూపులు ఆగిపోయాయి, గబ గబ చదవటం మొదలుపెట్టాను.

"మద్రాసు" 17.

హోటల్ అంబికాలో ఒక యువతి ఆత్మ (హత్య) హత్య. ఆత్మహత్య చేసు కున్న యువతిచేతిలో తన మరణానికి ఎవరూ బాధ్యులుకారని వ్రాసిన కాగితం వుంది. సంతకం మిస్. పి. నాగినీదేవి అని వుంది.

ఈ నాగినిదేవి అనే యువతి ఆత్మహత్య చేసుకుందా? లేక ఎవరయినా హత్యచేసి ఆత్మహత్యగా సృష్టించారా? అన్న అను మానంపై ఇన్‌స్పెక్టరు వేలాయుధం తీవ్ర ముగా పరిశోధిస్తున్నారు.

అంబికా హోటల్ మేనేజరు గత రెండు రోజులుగా ఆ యువతి తన హోటల్లో రూమ్ తీసుకుని వున్నదని ...., రూమ్‌లోంచి బైటకు రాలేదని, ఒక తమిళ స్త్రీ - వయస్సు నలభై దాటిన ఆవిడ రూమ్‌లోకి వెళ్ళిరావటం చూశానని చెప్పాడు ఆ హోటల్ బాయ్.

ఆవిడ కోసం పోలీసులు తీవ్రంగా గాలి స్తున్నారు.

అంతా చదివి పేపరు ముఖానికి అడ్డంగా పెట్టుకుని చదువుతున్నట్లు నటిస్తూ ఆలో చనలో పడిపోయాను

నేనూ సుశీల, బీచి నుండి హోటలుకి రావటం ఎవరూ చూచి వుండరు. అరవ మామీగా రూమ్‌నుంచి వీధికి వెళ్ళినప్పుడు. తిరిగి సుశీలను హత్యచేసి, వెళ్ళేటప్పుడు మాత్రమే చూచివుంటారు. అప్పుడు అదే వేషంలో వున్నాను. మరణించింది నాగిని అనుకున్నారు. అంతవరకూ అదృష్టవంతు రాలినే.

యిప్పుడు గంగూరాం ఏం చేస్తాడు?

నాగిని అనే యువతి రూమ్‌కు మరొక ఆమె ఎందుకు వెళ్ళి వచ్చింది? అని ఆలో చిస్తాడు. ఇన్‌స్పెక్టరు హత్యా? ఆత్మ హత్యా? అని పరిశోధనలోకి దిగటము, యివన్నీ ఆలోచించి నేను తనని మోసగించి పారిపోయినట్లు గంగూరాం అనుకోవచ్చు, యిరువురూ పరిశోధన మొదలు పెడతారేమో?

ఆవలిస్తే పేగులు లెక్కపెట్టగల ప్రబు ద్ధుడు గంగూరాం,

అలా అనుమానించక నేను భయపడి గత్యంతరంలేక ఆత్మహత్య చేసుకున్నానని పొరపడ్డాడా? యిహ నాకేం ప్రమాదంలేదు. అలా అయితే .... నా జాగ్రత్తలో నేను వుండటం నాకే మంచిది. ఎందుకయినా....

"చదవటం అయితే పేపరు యిస్తారా? మా వూరు రాబోతున్నది దిగుతాము" ఆమె అన్నది.

పేపరు యిచ్చేశాను, చదవటం అయింది అన్నట్లు తల పంకించి. వృద్ధ జంబూకం యింకా నన్నే చూస్తున్నాడు. తపనగా.

నా భ్రమ కావచ్చు బస్సులో అందరూ నన్నే చూస్తున్నట్లు అనిపించింది. నేను తన

వైపు చూడటం గమనించి చటుక్కున చూపులు తిప్పుకున్నాడు కండక్టరు.

ఈ బస్సులో ఎవరైనా నన్ను వెంబడిస్తున్నారని తెలుసు కోవాలంటే యిప్పుడు ఈ భార్యాభర్తలు దిగేచోట దిగటమే.

మేము ముగ్గురం తప్ప మరెవరూ దిగక పోతే ఎవరూ నన్ను వెంబడించనట్లే మరో పది నిమిషాలకు బస్సు ఆగింది.

వాళ్ళిద్దరితో పాటు నేనూ లేచాను దిగటానికి, నా సూట్ కేస్ పట్టుకుని.

"మీరు దిగాల్సింది యిక్కడ కాదు కదా మేడమ్!" కండక్టరు కొంపమునిగి నట్లు ప్రశ్నించాడు

"గుర్తుంది." అంటూ బస్సు దిగాను.

కండక్టరు ముఖం నల్లపడింది.

మేము ముగ్గురం తప్ప మరెవరూ దిగలేదు

దుమ్ము రేపుతూ బస్సు బైలు దేరింది.

# 5

సరిగా పదమూడు రోజులు అయింది.

గంగూరాం మొదటిసారిగా నావిషయంలో ఓడిపోయాడు.

ఆరు రోజుల క్రితమే గంగూరాం చేతిలో దారుణంగా మరణించి వుండేదాన్ని. చేతికి చిక్కినట్లయితే.

గంగూరాం అంతటివాడిని మోసగించి, గడువుదాటి ఆరురోజులు బ్రతికి వున్నానంటె అది నా తెలివికాదు.

దైవం నాకుచేసిని సహాయం.

నా జీవితంలో మొదటిసారిగా భగవంతుడికి మనస్ఫూరా నీరాజనాలు అర్పించాను.

ప్రతిరోజూ పేపరుచూస్తూనే వున్నాను.

అందికా హోటల్లో నాగిని హత్యగురించి ఇన్ స్పెక్టరు వేలాయుధం పరిశోధన సంబంధించిన విషయాలు ఒక్క పేరా కూడాలేవు.

అది నా అదృష్టము.

చంద్రముఖి వజ్రం, చేతి సంచిలో దబ్బు వుంది. ఏ పల్లెటూరో వెళ్ళి ప్రశాంతంగా కొన్ని రోజులు గడిపి ఆ తరువాత ఏమి చేయవలసిందీ ఆలోచించవచ్చు

వేషంమార్చేసి సిక్కు యువకుడిలా తయారయ్యాను. సూట్ కేసు పట్టుకుని బైలు దేరాను రైల్వేస్టేషనుకు.

రైల్వేస్టేషనుచేరి అప్పుడేకదలబోతున్న మెయిలులో కాలు పెట్టాను, సెకండ్ క్లాస్ కంపార్ట్ మెంటులో పట్టుమని పదిమంది కూడా లేరు.

విజయచిత్ర తిరగవేస్తున్న పదహారేళ్ళ అమ్మాయి నావైపు దొంగ చూపులు చూస్తున్నది.

నేను తన కళ్ళ ఖూదంగానే పుస్తకంలో తల దూర్చేసు కుంటున్నది.

పురుష వేషంలో వున్న ఆ దదాన్ని కాబట్టి ఆయువతి చూచే చూపులకు స్వీట్ డ్రీమ్స్ కలగటం లేదు.

అనుమానం కలగకుండా మధ్య మధ్య కొంటె చూపులు విసురుతున్నాను.

"విజయచిత్ర. చలనచిత్ర, పత్రిక, ప్రభ, డైలీ పత్రిక," అంటూ కేక లేస్తూ నేనున్న కంపార్ట్ మెంట్ దగ్గర గావుకేకలు పెడుతున్నాడు ఓ కుర్రాడు.

"డైలీ పత్రిక, చలనచిత్ర" కొన్నాను.

పత్రిక మొత్తం తిరగ వేసినా, సుశీల హత్య విషయం లేనందున అమితానందం అనుభవించాను.

"అమ్మాయి కనుపడుట లేదు." అని చదివి సుశీల విషయం కాదు కదా అనుకుంటూ చదవటం మొదలు పెట్టాను.

"అమ్మా నాగూ!"

నేను ఆ రోజు "చంద్ర" విషయంలో కోప్పడ్డానని, ఇల్లు విడచిపారిపోయావు, నీవు వెళ్ళిపోయావని అమ్మ బెంగతో మంచం పట్టింది. ఇది చూచుకుని నీవు ఎక్కడున్నా

# బుల్లి బుల్లి యిసిత్రాలు

— రంధి సోమరాజు

వోడికి
యే లచ్యం వుంటే
ఆ లచ్యమే
దేము డౌరే ....
అది సాదిత్తే
దేమున్ని
కలేసుకున్నట్టే

* * *

బుర్రదతడికి దొండపండిత్తే
ఆడు దాన్ని తెగ సీకుతూ
మొంచక్కా ఆత్తాడు
కాని
ఆకలెయ్యిగానె దాన్నిసిరీసి
కెవ్వుమని
యిల్లెగర గొడ్తాడు
యీ పెటులకి
సినేమాలూ,సోకులూ,అయ్యీఇయ్యీ
ఒటవొత్తువుల్లా సేతిలో ఎట్టిత్తె
అల ఆకలెగిరిపోద్దేటి•
సరీగ్గ ఆకలేసియేల
సినేమాలు తగలెట్టీసి
సోకుల మక్కెలిరగదీసేసి
ఆ దొండపండు సుకాల
తొక్కొల్చేసి
పేనాలు తీసేత్తారు •

యీ పెటుత్తానికీ మాత్తరం కూడ
తెలీదు

* * *

మాటేన రానోడు
నిప్పు సేసీసుకోడం
కనిపెట్టీసినాడని
ఆడు వుత్త పాతకాలపు
సింతకాయ పచ్చడోడని
ఆ తెలివితక్కువోడు సేసిన పని
మనవూ సేసీసమేనా అని
మనోడు
నిప్పుతో
వొన్నం వొండుకోడం
మానీత్తె
మూడోనాటి కాడు
సావుమొగ మేసీసుకోని
కాటికాడికి సిద్దమైపోనాడంట
సాలింక ఎదవేసాలంటూ
ఆ నిప్పులమీదే యింతకూ డుడకేసి
అడి మొగాన కొట్టి
ఐతకడాని కోడు సత్తెంసెప్పినా
నెత్తినెట్టుకోవాల్లోరే
అందంట ఆడిపెల్లాం ;

సరే ఇంటికి రావలసినది. నిన్ను కోప్పడను. చంద్రను నీవాడిగా చేస్తాను. యిది చూచి కూడా యింకా భయంతో నీవు తిరిగి రాక పోతే, నేనే బయలుదేరి నీవు ఎక్కడున్నా వెతికి తీసుకువచ్చి నా మాట తప్పకుండా అమ్మచేతిలో పెడతాను. మీ అమ్మకు మాట

యిచ్చాను. ఆవేశం తప్ప మరొకటి ఎరుగవు. యీ ముసలి తండ్రిని అవస్త పెట్టక అస్తి పంజరంలా మంచానికి అంటుకుపోయిన మీ అమ్మ కోసమైన నీవు రావలసినది.

నీ తండ్రి
గంగ రామయ్యా.

వాటే వండర్ ఫుల్ !

ఎంత తెలివితేటలు వుపయోగించావు గంగూరాం ?

నేను తప్పించుకుపోయినట్లు గ్రహించి నిన్ను విడచిపెట్టనని హెచ్చరిక చేయటం అన్నమాట యిది.

నాగూ అంటే నా పేరు చంద్రం అంటే చంద్రముఖి వజ్రం. అమ్మ అస్తిపంజరం వాళ్ళ గుర్తు. అమ్మకు అప్పగిస్తానంటే ఎక్కడున్నా ఎప్పటికయినా నీ చావు నా చేతిలో ఖాయం అని. గంగరామయ్యా అంటే గంగూరాం అని.

అసాధ్యపు వెధవ, పగపట్టిన పాము,

మిష్టర్ గంగూరాం ! నువ్వు ఉత్త పగ పట్టిన పామువి. నేను ఆడత్రాచు. నన్ను పట్టటానికి నీ తలలో జేజమ్మ దిగి రావాలి" కసిగా మునిపంటితో పెదవి కొరుక్కుంటూ అను అన్నాను.

పేపరు కొనటం మంచిదే అయింది.

నా చేత హత్యచేయబడిన సుశీలరూపంతో ఆమె వూరు వెళితే ?

ఆ పనే చేస్తేసరి, తరువాత సంగతి ఆలోచించవచ్చు. గట్టిగా ఓ నిర్ణయానికి వచ్చాను. పక్క స్టేషనులో ట్రైను ఆగంగానే షూట్ కేసు పట్టుకుని దిగాను. కాలినడకన ఊళ్ళోకి బైలుదేరాను. ఆ పక్క మరో ఊరే సుశీలది. వేషంమార్చి తిరిగి ట్రైను ఎక్కి సుశీలవాళ్ళ ఊళ్ళోదిగితే సరి.

# 6

"కీచ్ !" మంటూ నా కంఠంలోంచి కేక వినపడింది. నా మెడమీద బిగుసుకున్న చేతివల్ల.

వెనుకనుంచి బలమైనచెయ్యి నా కంఠాన్ని గట్టిగా పట్టుకోబట్టి వెనుకకు తలతిప్పి చూడ లేకపోయాను.

అంతిమ విజయం నాదని గంగూరాం ని హేళన చేయాలనుకున్న నేను. చివరకు అస్తిపంజరం ముఠాకు చిక్కక తప్పలేదు.

"మోసగించి పారిపోయినదానివి మళ్ళా ఎట్టావచ్చావే చిలకా !" హేళన కశి మిళిత స్వరంతో నన్ను పట్టుకున్నవాడు ప్రశ్నించాడు.

అమ్మయ్య వీడెవరో కొత్తవాడు నాకు బాగా తెలుసు గంగూరాం ముఠాలో ఎవరి గొంతూ యిలా వుండదు.

"మాట్లాడవేమే" అంటూ వాడు గిరుక్కున తనవైపు తిప్పుకున్నాడు నన్ను.

కొత్తముఖం గండుపిల్లి గుర్తుకు వచ్చింది.

సుశీల వేషంలో వున్నా కాబట్టి నన్నే సుశీల అనుకుంటున్నాడు పిచ్చి వెధవ..

వాడు కింద నుంచి పైదాకా తీవ్రంగా చూచాడు. నన్ను.

"ఎవతెవే నీవు ?"

"నేను.... నేనే...."

"నాతో ఘోళా కోళం ఆడకు, సుశీల ముఖంలా నీ ముఖం ఎలా వుందీ అంట !"

వాడి మోటు చేతిలో నా భుజం నలిగి పోతున్నది. బాధ పైకి తెలియకుండా జాగ్రత్తపడు తున్నాను. వీడికి, సుశీలకు సంబంధం వుంది. నేనే సుశీలనని బుకాయించి ప్రయోజనం లేదు.

"యహ ! మాట్లాడక పోతే మా చెడ్డ చిరాకేస్తది నాకు, చెప్పవే చెప్పు సుశీలవి

ఎట్లా అయ్యావు ? సుశీల ఏమయింది ?"

"నాకూ మా చెడ్డ చిరాకేస్తుందది మామా ! అసలు నువ్వెవ్వరు ? సుశీల ఏంటే ? ఎందీ వ్యవహారం ? అసలు కిథే టీ అంట."

"ఓస్....ఓస్....ఓస్ ! మనసా కొడత వటే ? మునసబు గారికి చెప్పా. మీకెందుకు దొరా ! మూడు లోకాలు గాలించి సుశీలను తెచ్చి మీ చేతుల్లో పెట్టకపోతే నా పేరు సింగడేకాదు అని. మూడు ళ్ళుకూడా గాలించకుండానే యీ వూళ్ళోనే దొరికావు గదా - అనుకుంటే ! తస్సాదియ్య సుశీలవికాదు గిసీలవి అయితివి."

సింగడుగాడు మాట్లాడుతుంటే నోట్లోంచి నాటుసారా వాసన గుప్పున కొడుతున్నది.

"హి....హి....హీ....నేను గిశీలనని తెలిసిందిగా నన్ను వదిలెయ్యి" ప్రాధేయ పడుతూ అన్నాను. మరో విషవలయంలో పడకుండా ఎలా తప్పించుకుందామా అని లోలోన తీవ్రంగా ఆలోచిస్తూ

"యిదిగో నాతో పరాచికం ఆడక. నిన్ను దొరకాడ వదలుతా. ఆ తరువాత నీ అదురుష్టం. దొర కుక్కని చూస్తే వదలడు. మా సరసుడులే స్వరగము చూపిస్తాడు" కన్నుకొడుతూ అన్నాడు.

యిహ మాటలతో లాభంలేదు. గంగూరాం నాకు ఆపదసమయాలలో నేర్పిన విద్య ప్రదర్శించాల్సిందే అనుకుంటూ నాచెయ్యి వాడి మెడమీద వేశాను.

అప్పటికే వాడి మోటుచెయ్యి ఎత్తి "ఫెటీల్"మని నా నడినెత్తిన మోదాడు.

స్పృహ తప్పుతున్న నాకు వాడిమాటలు లీలగా వినిపించాయి.

"నన్నే మోసం చేస్తావే దొంగ...."

# 7

కళ్ళు నులుముకుంటూ లేచి కూర్చున్నాను.

వెయ్యి సమ్మెటలుపెట్టి ఒకేసారి మోదినట్లు తలపోటుగావుంది.

లీలగా జరిగింది గుర్తుకువచ్చింది.

సింహం బోనులోంచి తప్పించుకుని పులి బోనులో బంధించబడి నట్లయినది నా పని.

జరిగింది ఆలోచిస్తూ మోకాళ్ళపై గడ్డం ఆనించి తలుపువైపు చూస్తూ కూర్చున్నాను.

నేను వున్నది గదిలాలేదు. ఇనప్పెట్టెలా వుంది. యీ గదిని కట్టినవా రెవరోగాని ఒక్క చిన్న కిటికీకూడా లేకుండా డబ్బాలా కట్టిపారేశాడు.

తలుపులు తెరుస్తున్నట్లు కిర్రుమని శబ్దం అయింది.

అలాగే కూర్చున్నాను. కళ్ళార్పకుండా తలుపువైపు చూస్తూ.

తలుపులు బార్లా తెరుచుకున్నాయి.

సింగడు ముందు వాడి వెనుక ఆజానుబాహుడయిన ఎలుగుబంటి రూపం గలవాడు తెల్లని ఖరీదైన బట్టలు ధరించి రిమ్‌లెస్ కళ్ళజోడుతో ప్రవేశించారు యిరువురు.

"మా దొరగారు, యీ చుట్టుపట్ల పది వూళ్ళకూ మునసబుగోరు" సింగడు ఛాతీ విరుచుకుని గర్వంగా చెప్పాడు.

మునసబు కుడిచెయ్యి మీసాలమీదకు పోయింది. తనేపాటి రసికుడో చూపుల్లో చూపిస్తున్నాడు. తుమ్మల్లో పొద్దుపోయిన ముఖమూ వీడును.

నా మౌనం మునసబు గాడికి నచ్చలేదల్లే వుంది. నా ముందుకు వచ్చి నిలబడ్డాడు.

"సింగడు చెప్పింది వినపడిందా ?" హూంకరిస్తూ అడిగాడు.

"ఊఁ...!" మూలిగాను సన్నగా.

"మరి మాట్లాడవేం ?"

"ఏం మాట్లాడా వేమిటి?"

"సుశీల నా మేనకోడలు. అది ఏమయింది?"

"సుశీల తెలియదు నీ మేనకోడలు తెలియదు. నన్ను చూచి పొరపడ్డారు."

"పది ఊళ్ళు ఏలుతున్న మునసబును నేను, నన్నే దగా చేయకు, సుశీలను ఏం చేశావు? దాని వేషంలో ఎందుకు వచ్చావు? చెప్పు?"

"అయ్యా! మీ సుశీలకు నాకు పోలిక ఉండవచ్చు, నేను యీ వూరు రావటము నా ఖర్మ అంతే. నన్ను వదిలేస్తే నా దోవన నేను పోతాను" ఎంతో జాలిగానటిస్తూ అన్నాను.

"అయితే నిజం చెప్పవన్న మాట!" అంటూ నా చెంప మీద ఛట్ మని కొట్టాడు. అంతే ఎర్రగావున్న కళ్ళు మరింత ఎర్ర బారాయి. క్రోధంతో నా చెంప రెండో సారి ఛళ్ ఛళ్ మంది. ఎలుగొడ్డు చేతులో.

భగభగమని బుగ్గ మండి పోతున్నది. నోరు మూసుకున్నాను బాధపడుతూ. కత్తి, పిస్టల్, సైనైడ్. మత్తు మందు ఆటోమేటిక్ అగ్గి పెట్టె సైజు కెమెరా. సిగరెట్ లైటర్ లా కనిపించే టేప్‌రికార్డ్. మొదలైన ఆయుధాలు నా ముస్తాబులో రహస్యంగా దాచివుంచాను. చేతిలోకి తీసుకొనేటందుకు ఒక్క క్షణం కలసివస్తే చాలు.

"ఒరేయి సింగడూ! బైట కాపలా వుండు. దీని సంగతి నేను చూస్తాను."

మునసబుమాట పూర్తికాకుండానే సింగడు బైటకు వెళ్ళాడు.

నేను ద్రౌపదిని కాకపోయినా ఎలుగొడ్డుగా మునసబు మహాసురుడిలా కనపడ్డాడు. నా కర్మ.

"నేను సుశీలను కానని అంటే మీరు నన్ను నమ్మటం లేదు. మిమ్మల్ని చూడంగానే మంచి వరసులని. మీ సన్నిధిలో ఓ రాత్రి గడిపిన అపరిమిత స్వర్గ సౌఖ్యం అనుభవిస్తుందని ఊహించాను. నాకు నేనై నా తనువు ఆనందంగా మీకు అర్పించుకుంటాను సుశీల ఎవరు ఏమిటి చెప్పండి!" లాలనగా మునసబు భుజం మీద చెయివేసి అడిగాను.

బ్రహ్మాండమైన పుట్టు కిమ్మతెలుబు. పది వాళ్ళ మునసబుగా ఆవేశంతో పుట్టింది నా మాటలు వినంగానే....

"నీ పేరు!" ప్రేమగా అడిగాడు నా భుజం మీద చెయ్యివేసి రాస్తూ.

"నా...నాపేరు ప్రమీల," ముద్దుగా చెప్పాను.

"నువ్వు చెప్పింది నిజం కాని, అబద్ధం కాని, నేను నిజమే చెబుతున్నాను. నాకు స్వయాన అక్క కూతురు సుశీల. యీ వూరికి కొత్తగా ఒక పంతులుగాడు వస్తే వాడిని ప్రేమించింది. పిచ్చికుక్కను తరిమినట్లు తరిమాను ఆవేళనుండి యీ వూరినుంచి.

సుశీలను పెళ్ళాడాలని పెళ్ళి ముహూర్తం పెట్టిస్తే ఓ రాత్రివేళ తప్పుకుపోయింది.

మునసబు చెప్పుకుపోతున్నాడు. నా చేతులు సూక్ష్మంగా పనిచేస్తున్నాయి. ఒడిలో దాచిన పిస్టల్ మెల్లగా బైటకు తీయటానికి.

"మనువాడాలనుకున్నది లేచిపోతే, మొగాడికి ఎంత అవమానం...! అది దొరకాల మక్కెలిరగదన్ని మెడలో మూడుముళ్ళు వేసి ప్రతి రాత్రి నరకం చూపించనూ....?"

వేగంగా లేచి నుంచున్నాను. నా చేతిలో పిస్టల్ సూటిగా మునసబుకు గురిపెట్టబడి వుంది.

"ఆ...ఆ...అదేమిటి!" తత్తరపాటుతో లేవబోతూ అడిగాడు.

"యిదేమిటో యిదెందుకు వుపయోగిస్తాలో తెలిసిందా!" పైకి కిందకు పిస్టల్‌ను

## 20. జిహ్వ చంపుకోవాలి




డా॥ ఎన్. ఆంజనేయులు

నలభై సంవత్సరాలు దాటాక వచ్చే జబ్బుల్లో మధుమేహాన్ని (డయాబెటిస్) ప్రథమంగా పేర్కొనాలి. మన దేశంలో చాలామంది ఈ వ్యాధిని మొదటి దశలో గుర్తించలేదు. అతిమూత్రం, అలసట, నీరసం ఈ వ్యాధి ప్రథమ లక్షణాలు. ఏవో బిళ్ళలు వాడుకుంటూ నీరసం నుండి తప్పుకోటానికి చూస్తారు చాలా మంది. మూత్ర పరీక్ష చేయించుకుంటే ఈ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు. మధుమేహానికి మాత్రలు వేసుకుంటూ కాలం గడపుతుంటారు చాలా మంది. రోగం ముదిరితే ఇన్సులిన్ ఇంజక్షన్లు చేయించుకుంటారు. అసలు ఆహార విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే మందులతో పనే వుండదు.

మధుమేహానికి పిండిపదార్థాలు తక్కువ వాడాలి. మాంసకృత్తులు ఎక్కువగా వాడటం మంచిది. అంటే అన్నం కొద్దిగా తీసుకొని, కూరలు ఎక్కువగా తినాలి. మరో విచారకరమయిన విషయం ఏమంటే, ఈ రోగులకు ఆకలి విపరీతంగా అవుతుంది. నోరు కట్టుకొని డాక్టరు సలహా ప్రకారం నడుచుకుంటే మందులు వాడాల్సిన అవసరం వుండదు. తీపి వస్తువులు పూర్తిగా మానివేయాలి. పత్యంలేకుండా ఆహారం తీసుకుంటుంటే ఎన్ని మందులు వాడినా నిష్ప్రయోజనమే. ఒక్కొక్కసారి 'డయాబెటిక్ కోమా' వస్తుంది. రోగిస్మారకం లేకుండా పడిపోతాడు. వెంటనే తెలుసుకోకపోతే ప్రాణానికే ముప్పు. తగిన జాగ్రత్తలో వుంటుంటే మధుమేహమున్నా భయపడాల్సిన అవసరముండదు.

---

విలాసంగా వూపుతూ అడిగాను.

"తెలుసు .... తెలుసు .... అది యిప్పుడు ఎందుకూ అని....?"

మునసబు కళ్ళల్లో ప్రాణభయం కొట్టొచ్చినట్లు కనపడుతున్నది. ఎవరి ప్రాణం వారికి తీపి. ఎవరి పుండు వారికి బాధ.

"నాకు తప్పుగా వుండే ప్రణయం యిష్టం లేదు అందుకు." అని చెబుతూ జాకిట్‌లో దాచిన కర్‌ఛీఫ్ తీశాను. వూపిరి బిగపట్టి కొద్దిగా మడత విప్పాను.

"యిదిగో నీ సుశీల బొంబాయి క్లబ్‌లో డాన్సు చేస్తున్న ఫొటో" అంటూ మునసబు చేతివైపు విసిరేశాను.

మునసబు ముఖం నల్లబడింది. కర్‌ఛీఫ్ మడతలో ఫొటో వుందేమో అని ముఖం దగ్గరగా పెట్టుకుని కర్‌ఛీఫ్ విప్పాడు, పాములా బుసకొడుతూ....

కర్‌ఛీఫ్ మధ్యలోవున్న ఘాటయిన మత్తు మందు మొదటిసారి పీలుస్తూనే "మోసం" అని గామాలి గొణిగి ఢబ్‌మంటూ మొదలు

నరికిన చెట్టులా పడిపోయ్యాడు.

పిస్టల్ చీరచెంగున దాచేశాను. హటాత్తుగా ఎవరైనా రావచ్చు. అందుకని చకచకా నా పని చేసుకు యిక్కడనుంచి పారిపోవాలి కర్ చీఫ్ తీసి తుడిచివేశాను. ఏమి జరగనట్టు గది బైటకువెళ్ళి తలుపులు దగ్గరకు వేశాను.

ఎదురుగుండా పెద్ద నడవా కనిపిస్తుంది ఎటువెళితే దారిబైటకు వెళ్ళటానికి వస్తుందో తెలియదు. ముందుకు సాగాను.

ఎదురుగా సింగడువస్తూ కనిపించాడు.

తత్తరపాటులో కంగారు, లోలోన దాచుకున్నాను. చిన్నగా విలాసంగా అల ఓలగా చూస్తూ చిరునవ్వు నవ్వాను.

"సింగడూ ; దొర పిలుస్తున్నాడురా ? ఎన్నిసార్లు కేకలువేసినా వినపడలేదా ?" రాజుగారి ముద్దుల భార్యలా ఫోజు పెట్టి గంభీరంగా అన్నాను.

"మునసబుగారు ; మాంచి రసికులోయ్ ? సింగడూ?" వెనుదిరిగి దారి తీస్తూ అన్నాను.

సింగడు తిరిగి నేను మునసబు గదివైపు వెళ్ళటం చూచి మారు ప్రశ్న వెయకుండా నా వెనుకనే వచ్చాడు.

గదివచ్చేవరకూ ముందు నడిచిన దానిని మెల్లిగా సింగడు ముందు వెళ్ళేటట్లు చూచుకున్నాను.

"పిలిచారాదొరా?" గది తలుపులు నెడుతూ అడుగుతున్న సింగడు అబ్బా?" అన్నాడు. తిరిగి మరోసారి "అబ్బా! అమ్మా.' అనకుండా పడిపోయ్యాడు.

నాచేతిలో పిస్టల్ పెట్టి సింగడి వెనుక నుంచి మోదటమే దానికి కారణం.

మత్తుమందు పీల్చిన మునసబు. తలమీద ముఖ్యమైన భాగంలో పిస్టల్ దెబ్బ తిన్న సింగడు. తిరిగి లేవాలంటే కనీసం నాలుగు గంటలు పడుతుంది.

ఈ నాలుగు గంటల టైములో ఎంత దూరం పారిపోగలనో అంతదూరం పారిపోవటం వెంటనే రూపం మార్చటం అత్యవసరం.

పొడవైన హాలులోంచి బైటపడ్డాను. ఎవరూ తారసపడలేదు. అదేదో వూరికి చివర కట్టించిన గోడవునులావుంది. అందుకే జనసంచారంలేదు. పైగా వాడకంలేని గోడవునులా వుంది. బైటనుంచి దాని ముఖం చూస్తుంటె,

చివరిసారిగా, ఆగోడౌనును చూచి చకచకా ముందుకు సాగాను.

[ఇంకా వుంది]

## స్పెషల్ సర్వీస్

మిలాన్‌లో ఆడవాళ్ళ దుస్తులు అమ్మే ఒక యజమానికి ఓ రోజు వున్నట్టుండి ఓ బ్రహ్మాండమైన ఐడియా వచ్చిందట. దాని ప్రకారం ఆయన ఒక ఫుల్ టైం జ్యోతిష్కుడిని షాపులో నియమించాడట. కొనుగోలు చేయడానికి వచ్చిన వారంతా తమ అదృష్టాన్ని ఉచితంగా పరీక్షించుకోవచ్చుట. దీనితో ఆయన షాపులో సేల్స్ బాగా పెరిగాయట.

సేకరణ : వసంత